హృదయోపదేశము
హృదయోపదేశము అను ఆధ్యాత్మిక బైబిలు సత్యాలు మీ ఆత్మీయ యాత్రలో తోడ్పడగలవని మేము కోరుతున్నాము.
Email: info@wisdomfortheheart.in | Web : www.wisdomfortheheart.in

# తలుపులు తట్టూ జవాబు వచ్చింది

అపో. కార్య 12:1-9

**పరిచయం:**

పద్దెమిదవ శతాబ్దపు కవి, విలియమ్ కౌపర్ ఇలా అంటాడు – దేవుడు, ఆశ్చర్యకరమైన రీతిలో సంచరిస్తాడు, ఆయన అద్భుతమైన కార్యాలను చేస్తాడు. ఆయన తన అడుగులను సముద్రములో వేసి తుఫానుపై స్వారీ చేస్తాడు.

నాకు ఈ మాటలు చాల ఇష్టం – ఎందుకంటే అవి మనకు మహోన్నతుడైన దేవుని జ్ఞపకం చేస్తాయి. అపొస్తలుల కార్యములు 12వ అధ్యాయం – ఉగ్రత మరియు ముందు జాగ్రత్తను చూపిస్తాయి. అవి గందరగోళం మరియు సంతృప్తిని కూడ మనకు తెలియ పరుస్తాయి.

## ఆదిమ సంఘ మార్గదర్శకుని మరణం

అపొస్తలుల కార్యములు 12వ అధ్యాయంలోని సంఘం ఆదిమ మార్గదర్శకుని మరణంతో (దృశ్యంతో) ప్రారంభమౌ తోంది. మొదటి రెండ వచనాలను చూడు.

> **"దాదాపు అదే కాలమందు రాజైన హేరోదు సంఘపు వారిలో కొందరిని బాధపెట్టుటకు, బలాత్కారముగా పట్టుకొని యోహాను సహోదరుడైన యాకోబును ఖడ్గముతో చంపించెను."**

పంద్రెండవ అధ్యాయం దాని సారాంశం పేతురు విడుదలతో ప్రారంభమౌతోంది. ఇది యాకోబును గూర్చి కొద్దిగ పేర్కొంటోంది. అది అతని మరణాన్ని గూర్చి ఆవేశపూరితమైన విధానంతో తెలుపుతోంది.

యాకోబు మరణాన్ని గూర్చి కేవలం కొద్దిగానే, ఒక్క వాక్యంతో తెలుపబడిందని నీవు తలుస్తావు. (గ్రీకు వాక్య భాగంలో ఏడు మాటలే చెప్పబడ్డాయి) అయితే, మరణాన్ని గూర్చిన ఈ క్లుప్త నివేదిక, కొంత అర్థంతరంగా ముగియడం కొంచెం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఒకవేళ వారు నీకు తెలిసినట్ల యితే, వారు చనిపోయారుయని చెప్పడం తప్ప మరో విషయం యేమి అవసరంలేదు.

యాకోబును తెలిసినవారందరికి లూకా క్లుప్త నివేదిక కన్నీళ్ళను, దు:ఖాన్ని కల్గిస్తోంది. ఈ దు:ఖం సంఘమంతటిలో అనుభవించబడింది.

అయితే వ్యక్తి ఎక్కువగా దు:ఖిస్తాడు – అతడే అతని సహోదరుడు యోహాను. మీరు సువార్తలను చదివినట్లయితే, ఈ ఇద్దరులో ఏ ఒక్కరు పేర్కొనబడిన, రెండవ సహోదరుడు సమీపంలోనే యుంటాడు. "యోహాను, యాకోబు" అనే మనం చదువుతాం... లేదా "యాకోబు మరియు యోహాను" యని కూడా ఉంటోంది. వీరిద్దరు పేతురుతో కలిసి క్రీస్తు స్నేహితుల బృందంగా ప్రస్తావించబడతారు. సాధారణంగా "పేతురు, యాకోబు మరియు యోహాను" యని యుంటుంది.

యాకోబు, యోహానులు – వీరురువురు వారి తల్లిని కలిసి వారిద్దరు రానైయున్న క్రీస్తు రాజ్యంలో కూడివైపున ఒకరు, ఎడమ వైపున మరొకరు కూర్చుండు లాగున ఆమెతో సిఫారసు చేయించుకుంటారు. మిగత శిష్యులకు ఈ విషయం నచ్చలేదు, ఎందుకనగా అది చాల గర్వకారణమైన విషయంగా తలంచారు మరియు యాకోబు, యోహానులే ఆ విషయాన్ని మొదటగా తలంచారు!

ఈ ఇద్దరు సహోదరులు విడదీయరానటువంటి వారు. ప్రస్తుతం వారిలో ఒకడు శిరచ్ఛేదన గావించబడ్డాడు. హతసాక్షి మరణం పొందడంలో యాకోబే మొదటి అపొస్తలుడయ్యాడు.

తీర్పును గూర్చి బైబిలు ప్రస్తావించకపోయినా, చారిత్రక గ్రంథాలు మాత్రం పేర్కొంటాయి. అలెగ్జాండ్రియ వాసుడైన క్లెమెంటూ, రెండవ శతాబ్ద ప్రారంభంలో ఇలా వ్రాస్తాడు – యాకోబు చంపబడుటకు వధ్య స్థలానికి తీసుకొని రాబడి నపుడు, ఆయనను తీసుకొని వెళ్తున్న ఒక సైనికుడు, రోమా అధికారుల ముందు యాకోబు విశ్వాసానికి కదిలింపబడి, అతను కూడ యేసు క్రీస్తును తన రక్షకునిగా అంగీకరించాడు. తత్ఫలితంగా, ఆ సైనికుడు కూడా యాకోబుతో పాటు చంప బడుటకు నడిపింపబడ్డాడు.

యేసు క్రీస్తు యొక్క అతి సన్నిహితులైన ముగ్గురు అపొస్తలులు కూడా చంపబడుట ఒక విషాదకరమైన వార్త.

**అపొస్తలుడైన పేతురు బంధింపబడుట.**

ఇది రాను రాను మరింత దారుణంగా పరిణమించింది. మూడవ వచనం చూడండి.

> **"ఇది యూదులకు ఇష్టమైన కార్యమని తెలిసికొని పేతురును కూడ పట్టుకొనెను. ఆ దినములు పులియని రెట్టెల పండుగ దినములు."**

ప్రస్తుతం, బైబిలు చరిత్ర (సంఘటన) అంత ఖచ్చితమైన వివరణను ఇచ్చినప్పుడు, నీవు ఒక బైబిలు విద్యార్థిగా, చురుకుగా వ్యవహరించాలి. ఇక్కడ దేనినైన పరిశోధించి బయటకు తేవలసియుంటోంది.

**పులియని రొట్టెల పండుగను గూర్చి**
**రెండు ప్రాముఖ్యమైన విషయాలు**

ఈ కాలంలో నేను పరిశోధించి వెలుపలికి కొని తెచ్చిన రెండు విషయాలను మీతో పంచుకొన నిమ్ము. అక్కడ నుండి నీవు వాటిని అందరికి అందజేయవచ్చు.

**1. మొట్టమొదట పులియని రొట్టెల పండుగ దినాలే పస్కాను ఆచరించే దినాలై యుంటాయి.**

ఈ పండుగ కాలంలో భక్తి గల యూదులందరు వారి ఇండ్లు క్షుణంగా వెదకి. పులిసిన పదార్థాలన్నిటిని పారవేసే వారు. పులిసిన పిండి కీడుకు గుర్తు మరియు అవిధేయతకు గుర్తు. వారు తమ ఇండ్లలోనుండి ఆ పులిసిన వాటిని ఊడ్చి పారవేస్తున్నారు.

అలాగే, సూచనాత్మకంగా, భక్తిగల యూదులందరు వారి గృహములను పాప ప్రక్షాళణ చేయసాగారు, అయినప్పటికి, పాపం తమ హృదయాలలోనుండుటకు వారు అనుమతి స్తున్నారు. వారు, త్వరలోనే మరో క్రైస్తవుని మరణాన్ని గూర్చి వత్తిడి చేయబోతున్నారు.

ఇశ్రాయేలు దేశం బాహ్యపరమైన పాపాన్ని సూచనాత్మకం గా వదిలించుకుంటున్నారు. అయితే, అంతరంగంలో నున్న పాపాలు ఇంకా ఆహ్వానింప బడుతూనే యున్నాయి.

**2. పులియని రొట్టెల పండుగ దినాలలో పేతురును ఖైదిగా చేయడం అతనిపై తమ ప్రభావాన్ని చూపించాయి.**

ఇవి ఎలా పేతురుపై తమ ప్రభావాన్ని ఏ విధంగా చూపించాయన్నదే నా మనస్సులోకి వచ్చింది.

ఇంతకు క్రితం, యోహాను సువార్తలో, పునరుత్థానుడైన ప్రభువు పేతురుతో అతడు హతసాక్షిగా మరణిస్తావని చెప్పాడు. పేతురు చేతులు కట్టివేయబడి అతనికి ఇష్టంలేని చోటుకు తీసుకొని పోబడుతాడు. అయితే, ఇది ప్రభువు, అది అతని ముసలి వయస్సులో జరుగుతుందని పేతురుతో చెప్పాడు. ఆ సమయంలో పేతురు పదిహేను – ఇరవై సంవత్సరాలు దాటి ఉండవచ్చా. మరియు, పేతురు గూడా ప్రభువును వెంబడించి తన ప్రభువైన క్రీస్తువలె మరణిస్తాడని. ఆయన సూచించాడు. పేతురు గూడా, యేసు ప్రభువు సిలువ మరణానంతరం, అనగా పస్కా పండుగ సమయంలో హత సాక్షిగా చనిపోయి యుండవచ్చు. –పస్కా!

ఇది పేతురుకు, ఈ భూమిమీద ఈ రాత్రి చివరి అవకాశంయని నేను చెప్పగల్గుతాను.

**ఆసక్తితో కూడిన మరియు నిర్ణయత్మకమైన ప్రార్థన.**

అపొస్తలుల కార్యములు 12:4–6 వకు కొనసాగించు.

**"అతనిని పట్టుకొని చెరసాలలో వేయించి, పస్కా పండుగైన పిమ్మట ప్రజలయొద్దకు అతని తేవలెనని ఉద్దేశించి, అతనికి కావలియుండుటకు నాలుగు చతుష్టయముల సైనికులకు అతనిని అప్పగించెను."**

లూకా, ఇది చాల నిరాశపూరితమైన సంఘటన యని క్రైస్తవులకు తెలియ చెప్పుటకు ఈ వివరాలన్నింటిని సేకరించాడు. చంపుటకు నియమింపబడినవ్యక్తి తన కత్తిని నూరుతున్నాడు. సూర్యోదయమవ్వడానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే ఉంది.

ఈ యావత్ సమాచారాన్ని మీరు వివరంగా పరికించాలని నేను మిమ్మును ప్రోత్సాహిస్తాను. 5వ వచనంలో ఈ రెండు పదాలు మనకు కనబడతాయి.

అయితే ప్రార్థన(!)

లూకా ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మనం ఈ వైరుధ్యాన్ని పోగొట్టుకోగూడదని భావిస్తాడు.

> పేతురు అడ్డగించబడ్డాడు, అయితే, సంఘం అతని కొరకు విజ్ఞాపన చేయసాగింది.
>
> పేతురు చెరసాలలో ఉన్నాడు, అయితే సంఘం ప్రార్థిస్తూనేయుంది.

ఇప్పుడు, ఎప్పుడు, ఈ సమయంలో సంఘం ప్రార్థించుటకు చాలా నేర్చుకోవాలి, అయితే, సంఘం ప్రార్థిస్తూనే యుంది.

5వ వచనంలో "ఆసక్తితో" యను పదం "సాగిలపడుట" గా తర్జుమా చేయబడింది. బహుశ వారు తమ ముఖములను దేవునిపైపు త్రిప్పి, నేల సాగిలపడి ప్రార్థిస్తుండాలి. హేరోదు తాను సంఘం కంటే గొప్పవాడను యని భావించియుండాలి. అయితే అతనికి సంఘమంటే యేంటో తెలియదు. అతడు తాను దేవునికంటే శక్తిగల వాడనని తలంచియుండాలి, అయితే, అతనికి దేవుడంటే తెలియదు.

హేరోదు యాకోబును చంపలేదు. ఎందుకంటే దేవుడు అతనిని అడ్డుకున్నాడు. యాకోబును దేవుడు తన "ఇంటికి" రావాలని కోరుకున్నాడు గనుక అతడు చంపబడ్డాడు. సంఘం తప్పకుండ యాకోబు కొరకు ప్రార్థించియుండాలని నేను నిస్సందేహంగా తలస్తాను. అయితే దేవునికి వేరే ఆలోచన లున్నాయి.

**పేతురు విడిపింపబడుట**

ఇప్పుడు ఏడు నుండి ఎనిమిదవ వచనాన్ని గుర్తించు.

**"ఇదిగో ప్రభువు దూత అతని దగ్గర నిలిచెను; అతడుండిన గదిలో వెలుగు ప్రకాశించెను. దూత పేతురు ప్రక్కను తట్టి – త్వరగా లెమ్మని చెప్పి అతని లేపగా సంకెళ్ళు అతని చేతులనుండి ఊడిపడెను. అప్పుడు దూత అతనితో నీవు నడుము కట్టుకొని చెప్పులు తొడుగుకొనుమనెను. అతడాలాగు చేసిన తరువాత దూత నీ వస్త్రముపైన వేసుకొని నా వెంబడి రమ్మని అతనితో చెప్పెను".**

**ఈ విషయం దగ్గర ఆగండి**

పేతురు వస్త్రాలు వేసుకోవడాన్ని గూర్చి ఒక వాక్యమంత ఎందుకు కేటాయించడం జరిగింది? ఆ దూత పేతురును ఒక్కొక్క మెట్టే తీసుకొని వెళ్ళింది. ఇది నా మూడు సంవత్సరాల కూతురుని నడిపించినట్లుగా అనిపించింది. ఓ ప్రేమ! నీ మేజోళ్ళు ధరించు. ఇది సరాగ్గినే యుంది. ఇప్పుడు నీ బూట్లు వేసుకో. ఇది తప్పు కాలుకు వేసుకున్నావు. ఇప్పుడు ఇది సరిగ్గానే ఉంది...!

పేతురు నీ బట్టవేసుకో, ఇప్పుడు నీ జోళ్ళు ధరించు! ఇప్పుడు నీ అంగీ వేసుకో! ఎందుకు?

ఒక కారణమేంటంటే పేతురు దానిని కలగా

భావిస్తుండాలి. జైలు నుండి బయటకు వచ్చే వరకు తాను కలగన్నానని పేతురుకు తెలియక పోవచ్చు తాను బయటకు ఒక అద్భుతమని అతడు గ్రహించియుండాలి.

అయినప్పటికి, మరో విషయాన్ని గూడా గమనించాలి. దేవుడా అద్భుతం చేయదలంచితే, ఆ వ్యక్తి చేయగలిగిన కార్యాన్ని మాత్రం చేయడు.

దీనని గూర్చి ఆలోచించు, ఎందుకు పేతురు వెను వెంటనే తన బట్టలు వేసుకోలేదు? దేవుడు చేతులకు, కాళ్ళకున్న గొలుసులు ఊడిపడేలా చేయగలడు; అలానే అతని అంగీకూడా! గాని ఆయన ఎందుకు చేయలేదు? పేతురు పేతురుగా తన వస్త్రాలను వేసుకోవచ్చు. పేతురు తన గొలుసులను తనంతట తాను తెంపుకోలేదు, వదిలించుకోలేదు. కేవలం దేవుడు మాత్రమే చేయగలడు-అయితే పేతురు తన జోళ్ళు తాను వేసుకోగలడు.

నేను ఎఫెసీ 6వ అధ్యాయం గూర్చి తలంచకుండా ఉండ లేను. ఎందుకంటే మనం ఆధ్యాత్మిక యుద్ధం చేయడానికి అవసరమైన యుద్ధపరికరాలను ఆయన సమకూర్చగలడు. శిరస్త్రాణం, డోలు, జోళ్ళు, దట్టి... దేవుడు ప్రతి విశ్వాసికి అవసరమైన ప్రతి దానిని సమకూర్చగలడు, అయినప్పటికి, 13వ వచనంలో పౌలు ఇలా అంటాడు... దేవుని రక్షణ కవచం ధరించండి...

ఈ వాక్యం వర్తమాన కాలంలో వ్రాయబడినందున, ఈ కవచం ఒక్కసారే ధరిస్తావని కాదు గాని, ప్రతిదినం దానిని ధరించాలన్న అర్థాన్ని తెలుపుతోంది.

అయితే, ఇది క్రైస్తవునిగా అవ్వాలన్న విషయాన్ని గూర్చి తెలుపదు గాని, క్రైస్తవునిగా ప్రవర్తించడం ఎలానో అనే సత్యాన్ని ఇది ఎత్తి పట్టోంది.

దేవుడు, ఎందుకు నా చెడు అలవాట్లను నా వ్యసనాలను, దైవ రహితమైన ఆలోచనలను ఎందుకు తీసివేయగూడదని, బహుశ, నీవు తలస్తుండాలి.

దేవుడు, నీవు బైబిలును చదువుతూ, వీడియోలు, మ్యాగజిన్లు, సిడిలు విడిచి పెట్టాలని ఆయన కనిపెడ్తున్నాడు. నిన్ను నీవు సక్రమమైన పద్ధతిలో వస్త్రాలు ధరింపచేసుకోవాలని కూడా ఆయన వేచియున్నాడు. మీలో కొందరు జోళ్ళు మరియు అంగీ ధరించినప్పుడు, ఎలాంటి విడుదలను నీవు అనునభవిస్తావో చెప్పనక్కరలేదు.

తొమ్మిది, మరియు పదియవ వచనాలను గమనించు:

**"అతడు వెలుపలికి వచ్చి దూత వెంబడి వెళ్ళి దూత వలన జరిగినది నిజముగా జరిగెనని గ్రహింపక, తనకు దర్శనము కలిగెనని తలంచెను. మొదటి కావలి, రెండవ కావలి దాటి పట్టణమునకు పొవు ఇనుప గవిని యొద్దకు వచ్చినప్పుడు దానంతట అదే వారికి తెరచుకొనెను. వారు బయలుదేరి యొక వీధి దాటిన వెంటనే దూత అతనిని విడిచిపోయెను. పేతురుకు తెలివి వచ్చి- ప్రభువు తన దూతను పంపి హేరోదు చేతిలోనుండియు, యూదులను ప్రజలు నాకు చేయ నుద్దేశించినవాటన్నిటి నుండియు నన్ను తప్పించియున్నాడని యిప్పుడు నాకు నిజముగా తెలియునని అనుకొనెను."**

అయితే దూతకేమైయుండాలి? అతడు కనపడిన రీతిలోనే అదృశ్యం కూడా అయ్యాడు! అతడు పేతురుతో కూర్చుండి ఒక కప్పు తేనీరు సేవించి పరలోకం గూర్చి కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు మాట్లాడలేదు. పేతురుకు ఏమి సలహాలను ఇవ్వడంగాని లేదా, అతడు ఏదైన నిర్ణయం గైకోవడానికి సూచనలనివ్వలేదు. ఈ రకమైన కార్యాలన్నిటిని కార్యక్రమంలోనే జరుగుతాయి. నిజజీవితంలో, అలాంటివన్ని పరిశుద్ధాత్మ మరియు దేవుని వాక్యం యొక్క బాధ్యతయై యుంది. ప్రాముఖ్యమైన టెలివిజన్ సమయం దానికి కేటాయించబడాలని నేను కనిపెట్టను.

## ఆసక్తిగల వారి అవిశ్వాసం

అపొ కార్య 12వ అధ్యాయం 12వ వచనం చూడు.

**"ఇట్లు ఆలోచించుకొని అతడు మార్కు అను మారు**

**పేరుగల యోహాను తల్లియైన మరియ యింటికి వచ్చెను అక్కడ అనేకులు కూడి ప్రార్థన చేయుచుండిరి."**

ప్రస్తుతం, ఈ విశ్వాసులు పేతురు విడుదల నిమిత్తం ప్రార్థిస్తున్నారని గుర్తించుకోండి. 13వ వచనం కొనసాగించు.

**"అతడు తలవాకిటి తలుపు తట్టుచుండగా, రోదే అను ఒక చిన్నది ఆలకించుటకు వచ్చెను."**

గ్రీకు భాషలో రోజ్ యనగా రోడా(గులాబి) ఈ రోజు మనం ఈ బానిస బాలికను రోజ్ లేక లోసియు అని పిలుస్తాం. 14 నుండి 15వ వచనాల వరకు సాగిపో.

**"ఆమె పేతురు స్వరాన్ని గుర్తుపట్టి, సంతోషము చేత తలుపుతీయక లోపలికి పరుగెత్తి కొనిపోయి పేతురు తలుపు దగ్గర నిలుచున్నాడని తెలిపెను. అందుకువారు – నీవు పిచ్చిదానవనిరి; అయితే తాను చెప్పినదే నిజమని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు – అతనిని దూత అనిరి."**

ఈ దృశ్యాన్ని ఊహించు. రోజు ప్రార్థన మందిరానికి పరుగెత్తుకొనిపోయి అతడు ఇక్కడ ఉన్నాడు యని చెప్తోంది.

"ఎవరు?"

పేతురు... అతడు తులుపుకు అవతల నిలుచుని యున్నాడు.

"నీవు పిచ్చి దానవు" నేను కాదు. నేను ఆయన స్వరం గుర్తుపట్టాను.

మంచిది నీవు ఏదో కథలు వింటున్నావు. ఇప్పుడు మనం ఇక్కడ ప్రార్థనకూటం మధ్యలో ఉన్నామని నీవు గ్రహించలేదా? ఇప్పుడు, మనం చూద్దాం. మనం ఎక్కడ ఉన్నాము? ప్రభూ, మా ప్రియ శిష్యుని విడిపించమని బతిమాలు కుంటున్నాం."

అపొస్తలులు చుట్టు తిరిగిన వారు, ప్రభువు చుట్టు తిరిగిన వారికి, ప్రార్థించడం రాలేదు. ఇది ఆసక్తికరంగా లేదా? వారికి దేవుడు ఏంచేస్తాడో చేయడో తెలియడం ఆసక్తికరమైన విషయం!

ఇది మనలాంటి సన్నివేశం గాదా! దేవుడు అనుకొంటే యేమైన చేయగలదు, అయితే ఆయన చేయడని మనం తెలుసుకున్నాం.

ఇది మనలను పోలి లేదా?

ఇప్పుడు 15వ వచనం చూడు.

అయితే ఆమె పట్టు వదలక చెప్ప సాగింది.

(వారిపై ఆనుకొని; ఆధారపడి యని అక్షరార్థంగా చెప్పుకోవాలి)

"...అయితే తాను చెప్పినదే నిజమని ఆమె ధృఢముగా చెప్పినపుడు.." వారు – అతని దూత అనిరి

వారు ఆయన యొక్క "సంరక్షక దూత" యని భావించారు. ఈ సంరక్షణ దూత తాను కాపాడుచున్న వ్యక్తి రూపం దాల్చి ఇద్దరుగా ఉండి కాపాడుతుందని తల్మాడ్ విశ్వసించింది. ఈ విశ్వాసులందరు ఈ సత్యాన్ని విశ్వసించక పోవడంచే వారు కేవలం ఒక మూఢ నమ్మకం జవాబుతో మిగిలిపోయారు.

అయితే తర్వాత జరిగిన దానిని బట్టి, రోసి ఈ ప్రశ్న అడిగియుండవచ్చునని భావిస్తాను, వినండి, అక్కడ కనబడినది ఒక దూతయై యుంటే, అతడు తలుపు తట్టడానికి ఎందుకు విసుగుకోవాలి?

వారు మౌనం వహించారు... ఎందుకంటే వారందరు వినగల్గారు. 16వ వచనం గుర్తుంచండి.

**"అయితే పేతురు ఇంకను తలుపుతట్టుచున్నందున..."**

(తలుపుతట్టడమే వారి ప్రార్థనలకు జవాబై యుంటోంది)

**"...వారు తలుపు తీసినప్పుడు, వారు ఆయననను చూచారు..."**

(ఇక్కడ ఏక వచనం నుండి బహు వచనంగా మారడం గుర్తించాలి – వారందరు కలిసి తలుపు యొద్దకు వెళ్ళారు)

వారు ఆశ్యర్య పోయారు.

"నేను చెప్ప లేదాయని రోజి అని ఉండాలి"

**దేవుని సహాయమును గూర్చిన వర్ణన.**

అయితే వారు దేవుని స్తుతిస్తూ, ఆనందంలో అరిచారు, అదే సమయంలో ఆనందబాష్పాలు కూడరాల్చియుండాలి.

పదిహేడవ వచనం చూడు.

**"అతడు – ఊరకుండుడని వారికి సైగచేసి ప్రభువు తనను చెరసాలలో నుండి యేలాగు తీసికొని వచ్చెనో వారికి వివరించి యాకోబుకును సహోదరులకును ఈ సంగతి తెలియజేయుడని చెప్పి బయలుదేరి వేరొక చోటికి వెళ్ళెను."**

వధింపబడిన అపొస్తలుడైన యాకోబు కంటే మరొక యాకోబు ఇతడు. ఈ యాకోబు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క పెద్దమ్మ కొడుకుయై యుండాలి. యాకోబు పత్రిక వ్రాసిన యాకోబు కూడ ఇతడే. 18, 19వ వచనాలను కొనసాగించు.

**"తెల్ల వారగానే పేతురు ఏమాయనో అని సైనికులలో కలిగిన గలిబిలి యింతంత కాదు. హేరోదు అతని కోసము వెదకినప్పుడు అతడు కనబడనందున కావలి వారిని విమర్శించి వారిని చంపనాజ్ఞాపించెను. అటు తరువాత హేరోదు యూదయ నుండి కైసరయకు వెళ్ళి అక్కడ నివసించెను."**

**అన్వయించుట**

ఈ వాక్య భాగము ద్వారా నేను అనేక పాఠాలు మీకు అందిస్తాను, బోధిస్తాను.

పేతురు ద్వారా నేర్చుకొన్న పాఠాలు. పేతురు నుండి నేర్చుకొన్న రెండు పాఠాలు.

**అసాధ్యమైన పరిస్థితులలో, తృప్తినొందియుండడం సాధ్యమే.**

పేతురు చనిపోకముందు రాత్రి అతడు నిద్రించడం ఆసక్తికరమైన విషయంగా నేను కనుగొన్నాను.

దావీదు, అధికార దాహంతో నున్న తన కుమారుడు అబ్షాలోము నుండి పారిపోతూ వ్రాసిన కీర్తన నాకూ జ్ఞాపకం వస్తోంది. అబ్షాలోము ఒక వేళ తన తండ్రిని పట్టుకొనియుంటే ఆయనను చంపివేసేవాడే. దావీదు కీర్తనలు మూడవ అధ్యాయం, ఐదవ వచనంలో ఇలా వ్రాస్తాడు.

**"యెహోవా నాకు ఆధారము, కావున నేను పండుకొని నిద్రపోయి మేలుకొందును."**

కొన్ని పర్యాయాలు దేవుడు మనలను బయటపడ వేయడానికి ముందు మనలను ఆయన మరణపు అంచువరకు తీసుకొని వస్తాడు. మనం చేసే ప్రయత్నాలన్ని ఖాళీయైపోయిన తదుపరే, మన ఆధారమంత శూన్యమైపోయిన పిమ్మటే, మనం అతిశయించకుండా ఉండేలా, దేవుడు అప్పుడు మనకు శరణ కల్గిస్తాడు.

పేతురు, దూత వచ్చిన సమయంలో నీవు యేంచేస్తున్నా వని పేతురు ప్రశ్నింపబడుటను నేను ఊహిస్తాను.

ప్రార్థిస్తున్నావా? భటులతో సాక్ష్యం చెప్తున్నావా? ఏం చేస్తున్నావు. పేతురు? నిద్రపోతున్నావా?

మరోవిధంగా చెప్పాలంటే, తన విడుదలలో పేతురు ప్రమేయం యేమి లేదు.

సంఘం నుండి నేర్చుకొనిన పాఠాలు:

**2.** సంఘం నుండి నేర్చుకొనవల్సిన రెండు పాఠాలను నన్ను ఉదహరింపనిమ్ము.

దేవుని చిత్తం పై ఆధారపడి చేసే ప్రార్థనలు, జవాబు కోసం ప్రార్థించేవ్యక్తి విశ్వాసంపై ఆధారపడియుండవు. ఈ విషయం యెడల నేను దేవునికి ఎంతో కృతజ్ఞుడనై యుంటాను.

ఎంతో కష్టమైన సంగతులను ఊహించి కనిపెట్టడం – దేవుని నుండి అత్యుత్తమమైన వాటిని చూచుటలో మనకు ఆటంకాలు కలిగించవచ్చు.

యాకోబు చనిపోయాడు; పేతురు చెరసాలలో ఉన్నాడు; హేరోదు సింహాసనంపై ఉన్నాడు. మరియు రేపు మరో భూస్థాపన కార్యక్రమం ఉన్నట్లుగా తోస్తుంది. ఇది చాల విషాదకరంగా ఉండటంచే, సంతోషకరమైన ముగింపును వారు తోసిపుచ్చారు.

నీవు ఇలాంటి పరిస్థితులను ఎప్పుడైన ఎదురుకొన్నావా? కేవలం దు:ఖం, విచారం మాత్రమే యున్నట్లుగా నీవు నమ్మావు; దేవుడు దీనినే చేయనైయున్నాడు.

దేవుడు నీకు చేసిన దానిని నీవు నిర్లక్ష్యం చేసావు. ప్రార్థనకు వచ్చిన దీవెనలు మరియు జవాబులను నీవు మరచి పోయావు. ఈ సమయంలో నీవు ఎక్కువగా కీడునే కనిపెట్టడంచే దేవుడు నీ జీవితంలో జరిగించిన అత్యుత్తమమైన దానిని నీ సన్నివేశంలో చూడ్డంలో విఫలుడు అయ్యావు.

**ప్రభువును గూర్చి బయలుపడిన వాస్తవాలు**

**3.** ప్రభువును గూర్చి నేను కనుగొన్న రెండు సత్యాలను నన్ను చెప్పనీయండి.

**ఆయన ఆశ్యర్యకరుడు**

హేరోదుకు దేవుడు ఎన్నో ఆశ్యర్యకార్యాలను చేసేవానిలా కనపడ్డాడు; హేరోదుకే గాక, సైనికులకు నిద్రలోనున్న పేతురుకు; గదిలో నిండుకున్న విశ్వాసులందరికి, వారు పేతురును ఒక ఆశ్యర్యకరమైన వ్యక్తిగా చూచారు.

పేతురును జైలునుండి ఎత్తి కొనిపోయి అతనిని ప్రార్థన కూటం మధ్యలో దింపవచ్చుగదా? అది ఆశ్చర్యకరమైనదై యుండగలదు, అయితే, దేవుడు చిన్న చిన్న ఆశ్చర్యకరమైన క్రియలు చేసి వాటిని పెద్ద అద్భుతాలకు జోడించతలంచి యుండాలి. ఆయన చిన్న అద్భుతాలనే చాసాడు – సైనికులు తెలుసుకోలేకపోయారు. సంకెళ్ళు ఊడి పడిపోవడం; తలుపులు వాటంతట అవే తెరచుకోవడం – ఇవియన్ని భక్తులను ఒక అద్భుతంతో ఆశ్చర్యపడేలా చేసింది.

జాన్ కాల్విన్ ఇలా అంటాడు, “ఆయన తరము వెంబడి తరమునకు మాట్లాడుటకు భక్తులకు అద్భుతాలను కలుగ జేసాడు”

**ఆయన పూర్తిగా తన స్వాధీనంలో ఉన్నాడు**

అవును, యాకోబు పేరు వ్రాయబడిన ఒక కొత్త సమాధి పట్టణం వెలుపల ఉంది. సంఘం శారీరకంగా చాల నష్ట పోయింది. క్రీస్తును ద్వేషించేవారు, క్రైస్తవులను చంపుతున్నా హేరోదు – రాజు సింహాసనంపై కూర్చొని ఉన్నాడు. దేవుడు సమస్తాన్ని తన స్వాధీనంలో ఉంచుకోగల్గుతున్నాడా? అవును! ఆయన ప్రణాళికలును ఎవ్వరు ఆపలేదు; ఆయన చిత్తాన్ని ఎవ్వరు మలపలేరు.

ఈ ఆలోచనను నామనస్సులో ఉంచుకొని, నా బైబిలు స్టడీ చివరలో నేను సమయం తీసుకొని పున:రావృతం గావించాను. దేవుడు తప్ప ఎవరు దేనిని పూర్తిగా తమ స్వాధీనంలో ఉంచుకోలేరు. హేరోదు ఎంత బలశాలియైనప్పటికి దేనిని తన స్వాధీనంలో ఉంచుకోలేదు. సంఘం కూడ అలానే! ముందుగనే తలంచిన నిర్ణయాలతో వారు ప్రార్థిస్తున్నారు. పేతురు కూడ స్వాధీనంలో లేడు. వీధిలోకి వచ్చిన తర్వాత కూడా ఏం జరుగుతుందో అతడు ఊహించలేకపోయాడు. వాస్తవానికి, పేతురు దిగ్భ్రాంతి చెందియున్నాడు. దీనిని తప్పకుండా.

దేవుడు నడిపిస్తున్నాడు.

దేవుడే చొరవ తీసుకొన్నాడు

దేవుడే చలింప చేస్తున్నాడు

దేవుడే అభిషేకిస్తున్నాడు

మార్గంలో ప్రతి మెట్టును ఆయన నియంత్రిస్తున్నాడు.

జీవితంలోని ప్రతి సంఘటనను దేవుడు తన స్వాధీనంలో ఉంచుకున్నాడు.

ఈ సన్నివేశం, దేవుడు మన జీవితంలో, అనగా విశ్వాసుల జీవితంలో జరిగే ప్రతి సంఘటనను ఆయన తన స్వాధీనంలో ఉంచుకుంటాడు.

ఈ సంఘటననంతటిని క్రోడికరించదల్చినట్లయితే, 24వ వచనాన్ని గుర్తించు, అది ఇలా చెప్తోంది.

**దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించుచుండెను.**

అనగా, తన బిడ్డల కొరకైన దేవుని ఉద్దేశాలు అప్పటికి, ఇప్పటికి శిథిలావాస్థలోలేవు! ఆయన ప్రణాలికలన్ని క్రమం తప్పకుండా సరియైన సమయానికే నెరవేరుతాయి.

దేవుడు ఆశ్యర్యకరమైన రీతిలో చలిస్తాడు, ఆయన అద్భుతకార్యాలను జరిగిస్తాడు.

ఆయన సముద్రంలో తన అడుగులను స్థిరపరుస్తాడు. తుఫానుపై స్వారీచేస్తాడు.